అయోధ్య శ్రీరామ తీర్థక్షేత్ర ట్రస్ట్ తెలంగాణ కోకన్వీనర్‌గా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ఖలీల్‌వాడి, జనవరి 4 : అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కమిటీ తెలంగాణ కోకన్వీనర్‌గా అర్బన్ శాసనసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణను నియమించారు. ఈ మేరకు ఆయనకు అయోధ్య పునర్నిర్మాణ కమిటీ తెలియజేసింది. కోకన్వీనర్‌గా నియమించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో అయోధ్యకు తరలించేందుకు ఆయన తగు చర్యలు తీసుకుంటున్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

బాల్కొండలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ మల్లయ్య

బాల్కొండ, జనవరి 4: మండలంలోని సొసైటీ, ప్రైవేట్ ఎరువుల దుకాణాలను భీమ్‌గల్ ఏడీఏ కంపాటి మల్లయ్య, మండల వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తనిఖీలను నిర్వహించారు. ఎరువులు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని, రైతులకు అవసరమైనంత ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు.

9 వరకు అలీసాగర్ నీటి విడుదల

నవీపేట, జనవరి 4: అలీసాగర్ లిఫ్ట్ ద్వారా విడుదల చేస్తున్న సాగునీటిని ఈనెల 9న నిలిపి వేయనున్నట్లు లిఫ్టు ఇరిగేషన్ ఏఈ ప్రణయ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి రెండో విడుతలో భాగంగా ఈనెల 17నుంచి నీటిని విడుదల చేస్తామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

భీమ్‌గల్, జనవరి4: సికింద్రాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రహమాన్ ఆధ్వర్యంలో నాయకులు మండల విద్యాధికారి స్వామికి గురువారం వినతిపత్రం అందజేశారు. బదిలీల్లో భాగంగా మూడు నెలల క్రితం గణితం సబ్జెక్టుకు చెందిన టీచర్లు బదిలీ అయ్యారని, దీంతో బోధన పరంగా ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు పవన్‌రెడ్డి, సంతోష్, ప్రణీత్, సాయి పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్ కమిటీ ఎన్నిక

మాక్లూర్, జనవరి4: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం యాంటీ డ్రగ్ కమిటీ(2023-24)ని ప్రిన్సిపాల్ గంగారాం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగారాం (ప్రిన్సిపాల్), కన్వీనర్‌గా ఎ.గంగాధర్ (లైబ్రేరియన్), సభ్యులుగా లెక్చరర్లు జాఫర్, శివకుమార్, నాగమణి, రవీందర్‌రావు, రాణా సంగ్రామ సింహుడు, ఎస్సై సుధీర్‌రావు తదితరులతో కమిటీని ఎన్నుకున్నారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ

భీమ్‌గల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నెప్రేమలతా సురేందర్

చేపూర్‌లో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందజేసేందుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతున్నది. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో అధికారులు, సిబ్బంది గురువారం దరఖాస్తులను స్వీకరించారు. పలు గ్రామాల్లో అధికారులు కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 6వ తేదీలోగా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ధర్పల్లి మండలంలోని కళాశాల తండా (మోబీన్‌సాబ్ తండా)లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ రాజేశ్ ప్రారంభించి, దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ్ మంజుల, అధికారులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లిలో తహసీల్దార్ వెంకట్‌రావు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో రాములునాయక్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని తాళ్లరామడుగు జీపీ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మండలంలో ఇప్పటివరకు 12,356 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ తెలిపారు. తహసీల్దార్ రవీందర్‌రావు, సర్పంచ్ ఇజాప లక్ష్మీ నర్సయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు సూచించారు. ఆర్మూర్ మండలంలోని చేపూర్‌లో గురువారం ఆరు గ్యారంటీలపై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల్లో సమగ్ర సమాచారం ఉండాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి అన్నారు. బోధన్ పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆర్జీల స్వీకరణ కేంద్రాలను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్, డీఈఈ లింగంపల్లి శివానందం, మేనేజర్ నరేందర్, కౌన్సిలర్లు తూము శరత్‌రెడ్డి, పిట్ల సత్యనారాయణ, అల్తాఫ్ పాల్గొన్నారు.

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో 5, 12 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ పరిశీలించారు. పురాణిపేట్, సికింద్రాబాద్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో రాజేశ్వర్ ప్రారంభించారు.

బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తండా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ తహసీల్దార్ గంగాధర్ కోరారు. ఈనెల 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు ఇవ్వని వారు ఆయా గ్రామాల కార్యదర్శులకు కూడా ఇవ్వవచ్చన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విఠల్, అధికారులు ఏపీఎం వినోద్ తదితరులున్నారు.

ఎడపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగాయి. మండల కేంద్రంలో 8 కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

38 మందితో డాటా ఎంట్రీ ప్రారంభం

ధర్పల్లి, జనవరి 4 : మండలంలో ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు 38 మంది ఆపరేటర్లను నియమించినట్లు ఎంపీడీవో లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు షిఫ్టుల్లో డాటా ఎంట్రీ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఉన్న తాధికారుల తదుపరి ఆదేశాల మేరకు ఆరు గ్యారెంటీలకు సంబంధించి చర్యలు చేపడుతామని, ఈనెల 17 వరకు డాటా ఎంట్రీ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ కోచ్‌లుగా జిల్లావాసులు

భీమ్‌గల్, జనవరి 4: జాగిర్యాల్ గ్రామానికి చెందిన ఇద్దరు సోదరులు సంగెం రాహుల్, సంగెం ప్రశాంత్ చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లో నిర్వహించనున్న 67వ జాతీయ స్థాయి అండర్-14, 17 విభాగంలో బాలబాలికల జట్టుకు కోచ్‌లుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ కొంపల్లిలోని సన్‌ఫ్లవర్ స్కూల్, ఫియర్‌సన్ స్కూల్‌లో వీరు పని చేస్తున్నారు.

'ఉన్నతి'పై ఉపాధ్యాయులకు అవగాహన

మోర్తాడ్, జనవరి4: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమాన్ని అమలు చేసే విధానంపై ఉన్నతి రాష్ట్ర రిసోర్స్ పర్సన్ లక్ష్మీనాథం గురువారం ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. బాలికల ఉన్నతపాఠశాలను సందర్శించిన ఆయన ఉన్నతి విధానంతో విద్యార్థులకు బోధించి, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శన

శక్కర్‌నగర్, జనవరి4: తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం బోధన్ బస్టాండ్‌లో కళాజాత బృందం ప్రదర్శనలు నిర్వహించింది. జిల్లా దవాఖాన ఐసీటీసీ కౌన్సిలర్ రాజన్న మాట్లాడుతూ ఎయిడ్స్ సంక్రమించకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కళాజాత బృందం సభ్యులు తమ ఆట, పాటల ద్వారా ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవీపై ప్రజలు భయాందోళనలు వీడి పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వ అందించే మందులను వాడాలని సూచించారు. కళాజాత బృందంలో స్నేహ సొసైటీ సభ్యులు సావిత్రి, సంపూర్ణ సురక్ష కేంద్రం స్రవంతి, జనంపాట డప్పు సంతోష్, గోపాల్ ఉన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

ఖలీల్‌వాడి, జనవరి 4 : జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ జిల్లా అంధుల వనరుల కేంద్రంలో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ, స్నేహ సొసైటీ, జిల్లా ప్రభుత్వ అంధ ఉద్యోగుల సంఘం, అంధ నిరుద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 215వ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి మేయర్ దండు నీతూకిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ఖలీల్‌వాడి, జనవరి 4 : విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జాతీయ బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నవతే ప్రతాప్, ఉపాధ్యక్షుడు చేతనచంద్ర అన్నారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం (బీ)లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను వారు గురువారం పరిశీలించారు. మధ్యాహ్న భోజన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి చింతకాయల రాజు, జాయింట్ సెక్రటరీ పి.సురేశ్, బీసీ నాయకులు కుర్లం శివ, జ్యోతి, సరిత, గణేశ్, రాజు, అమంద్ ప్రవీణ్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో భారత వికసిత సంకల్ప యాత్ర

పాల్దాలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

రుద్రూర్/ నిజామాబాద్ రూరల్, జనవరి 4 : రుద్రూర్ మండలంలోని రాయకూర్, సులేమాన్‌నగర్ గ్రామాల్లో భారత వికసిత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గంగారాం, ఖాదర్, ఎంపీడీవో బాలగంగాధర్, ఏపీఎం భాస్కర్, ఏపీవో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలోని పాల్దా గ్రామంలో కేంద్ర ఆరోగ్యశాఖ అధికారులు కమల్ ఆరోరా, ఆదిత్య లోహియా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో మధురిమ, సర్పంచ్ సుప్రియా నవీన్, ఎంపీటీసీ ఆమనీ నరేశ్, కార్యదర్శులు ధీరేందర్, ప్రియాంక పాల్గొన్నారు.

'మోడల్ స్కూల్‌కు బస్సులు నడపాలి'

రుద్రూర్, జనవరి 4 : మండల పరిధిలోని మోడల్ స్కూల్‌కు బస్సులు నడపాలని విద్యార్థి సంఘం నాయకులు అధికారులను కోరారు. మోడల్ స్కూల్ వద్ద వారు గురువారం విలేకరులతో మాట్లాడారు. మోడల్ పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థులు చదువుతున్నారని, బస్సులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సకాలంలో పాఠశాలకు చేరుకోలేకపోతున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మోడల్ స్కూల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చిన్న, జైన, సరోజ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

మోస్రా (చందూర్), జనవరి 4 : చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ శివారులో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు.

నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారని ఫిర్యాదు

సీపీ కార్యాలయానికి వచ్చిన మాల సంఘం సభ్యులు

నిజామాబాద్ క్రైం, జనవరి 4 : తమ సంఘం కొనుగోలు చేసిన స్థలంలో చేపట్టిన నిర్మాణ పనులను ఓ వ్యక్తి అడ్డుకుంటున్నాడని ఆలూర్ గ్రామానికి చెందిన మాల సంఘం సభ్యులు సీపీ కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. ఆలూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న తమ సంఘం పక్క ఉన్న ఖాళీ స్థలాన్ని సంఘం కోసం కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడ షటర్ల నిర్మాణం చేస్తుండగా.. తమ కులస్తుడైన నరేందర్ ఆ స్థలం తమదంటూ నిర్మాణ పనులను అడ్డుకుంటున్నాడని పేర్కొన్నారు. తమపై అక్రమంగా కేసులు పెడుతున్నాడని, ఈ విషయంపై విచారణ చేయించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షుడు అబ్బ గంగాధర్, బాధ్యులు ఆర్ష ప్రదీప్, బాలగంగాధర్, పెండ శేఖర్, పెండ భాస్కర్, ఆర్ష హరీశ్ తదితరులు అదనపు డీసీపీని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా యువజన క్రీడోత్సవాలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రిజిస్ట్రార్ యాదగిరి

ఇందల్వాయి, జనవరి 4 : స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని ఏబీవీపీ టీయూ శాఖ ఆధ్వర్యంలో యువజన క్రీడోత్సవాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ యాదగిరి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులనుద్దేశించి మాట్లాడారు. యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని, క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివ, నాగరాజు, సాయికుమార్, అమృత్‌చారి, ప్రమోద్, సింహాద్రి, నర్సింహ పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాపోటీలు

మోర్తాడ్, జనవరి 4: శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్‌లో గ్రామాభివృద్ధి, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. కబడ్డీ విన్నర్‌గా కొత్తపల్లి, రన్నర్‌గా తిమ్మాపూర్ జట్లు నిలిచాయి. వాలీబాల్ విన్నర్‌గా కమ్మర్‌పల్లి, రన్నర్‌గా కోరుట్ల జట్లు నిలిచాయి. గెలుపొందిన జట్లకు సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, ఎంపీటీసీ అస్మా అజారుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కల్లెం అశోక్, ఉప సర్పంచ్ నవీన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామ్, రాజేందర్, నరేంద్ర, రాజేశ్, సురేందర్, ప్రేమ్‌కుమార్, సందీప్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులతో తిమ్మాపూర్ కబడ్డీ జట్టు

ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

మాట్లాడుతున్న బోధన్ తెలంగాణ జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు

బోధన్, జనవరి 4: సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల విషయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, తెలంగాణ ఉద్యమకారులందరికీ 250 గజాల ఇండ్ల స్థలాలను కేటాయించాలని నాటి బోధన్ తెలంగాణ జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బోధన్ తెలంగాణ జేఏసీ జేఏసీ కన్వీనర్ పి.గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.మల్లేష్, స్టీరింగ్ కమిటీ నాయకులు జి.శివరాజ్ శివరాజు తదితరులు మాట్లాడారు. ముందుగా అమరవీరులు స్థూపం వద్ద వారు తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో కె.శంకర్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

సీఎం కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి నియమితులు కావడంతో జలాల్‌పూర్ వాసుల హర్షం వ్యక్తంచేస్తున్నారు. జి.చంద్రశేఖర్‌రెడ్డి పూర్వీకులది జలాల్‌పూర్ గ్రామం. ఆయన బాల్యంలో జలాల్‌పూర్‌లో గడిపారని, గ్రామంలో ప్రసిద్ధ రంగనాథ స్వామి ఆలయానికి కుటుంబ సభ్యులతో ఏటా వస్తుంటారని గ్రామస్తులు తెలిపారు. – బాల్కొండ, జనవరి 4

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED TEACHERS

★Wanted Teacher's to teach Abacus English,Matha,Physics,Social&Lady Accountant Nursery to X -Std E/M Only Contact : 83095 82476.
NT-324502

CHANGE OF NAME

★I, GOPU GANGARAM R/o. H.No. 1-20/C, Vill:Doodgaon, Mdl.Mendora, Dist.Nizamabad Now changed my Surname/ Name as GOPU GANGAIAH
NTZ-318889

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుదాం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు

నవీపేట, జనవరి 4: బీఆర్ఎస్ ఓటమి.. రాబోయే రోజుల్లో గెలుపునకు నాంది అని, ఎన్నికల్లో ఓటమి చెందామని కార్యకర్తల నిరాశకు లోనుకావద్దని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో దాస్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ శత్రువులు అయినప్పటికీ రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించేందుకు ఆ పార్టీలు కుట్రలు పన్ని ఒకటయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై ఇప్పుడే ప్రజల్లో నిరాశ మొదలైందని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్‌రావు, ఎంపీపీ సంగెం శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిడి దాస్, నాయకులు తెడ్డు పోశెట్టి, నీరడి బుచ్చన్న, న్యాలకంటి అబ్బన్న, వొక్కెర్ల కిశోర్‌రావు, దొంత ప్రవీణ్‌కుమార్, కే.సాయిబాబాగౌడ్, పురుషోత్తంరావు,, కృష్ణమోహన్‌రావు, కరిపె మల్లేశ్, లోకం నర్సయ్య, అల్లం రమేశ్, సూరిబాబు, గైని సతీశ్, మైనార్టీ నాయకులు బాబర్, ఉమర్, అలీం, జనార్దన్, శ్యామ్, ఆంజనేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య పూజిత అక్షింతలు

బోధన్, బోధన్‌రూరల్, జనవరి 4: పట్టణంలోని గోశాలరోడ్డు, వీరేశలింగం పార్కు, ఎల్‌బీఎస్ నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం శ్రీరామ భక్తులు అయోధ్య పూజిత అక్షింతలను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. బోధన్ మున్సిపల్ కౌన్సిలర్ అంకుసంధ్యా దాము ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ మండలంలో బెల్లాల్ గ్రామంలో అక్షింతల శోభాయాత్రను ప్రారంభించారు. శక్కర్‌నగర్ రామ మందిరం నుంచి అయోధ్య శ్రీరాముని ఆశీర్వాద అక్షింతల కలశ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బెల్లాల్ సర్పంచ్ రామావత్‌రాజు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాటర్ ప్యూరిఫయర్ వితరణ

వాటర్ ప్యూరిఫైడ్ మిషన్‌ను ప్రారంబిస్తున్న గిరిశ్‌రావు

కమ్మర్‌పల్లి, జనవరి 4: మండలంలోని కోనాపూర్ జడ్పీహైస్కూల్‌కు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ రూ.1.15 లక్షల విలువైన వాటర్ ప్యూరిఫైడ్ సిస్టంను వితరణ చేసింది. ఈ మిషన్‌ను గురువారం రాజన్నసిరిసిల్ల జిల్లా కథలాపూర్‌కు చెందిన వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ సభ్యుడు గిరీశ్‌రావు, హెచ్ఎం రాంప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దయాదేవయ్య, ఉప సర్పంచ్ టేకుల జలందర్, వీడీసీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, చిన్నారెడ్డి, చిన్నోళ్ల రెడ్డి, టేకుల సంజీవ్, ప్రభాకర్, నారాయణ పాల్గొన్నారు.

డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఖలీల్‌వాడి, జనవరి 4 : హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి, కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశ్‌ను బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రతినిధులు గురువారం కలిశారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని, జీవో 317 ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. కార్యక్రమంలో 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్‌కుమార్, కోశాధికారి జి.వేణుగోపాల్, విజయ్‌కుమార్, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం

బోధన్ రూరల్, జనవరి 4: మండలంలోని రాజీవ్‌నగర్ తండాకు చెందిన ఆర్.సుమన్ అనే విద్యార్థి ఇటీవల నేపాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో పాల్గొని విన్నర్‌గా నిలిచి గోల్డ్ మెడల్స్‌ను సాధించారు. దీంతో విద్యార్థిని శుక్రవారం బోధన్ తహసీల్దార్ గంగాధర్ చేతుల మీదుగా గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విఠల్, గ్రామస్తులు ఆర్. రవి దాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న గ్రామస్తులు

ఆలయంలో మంత్రి పూజలు

మాక్లూర్/ఆర్మూర్‌టౌన్, జనవరి4: మండలంలోని అడవి మామిడిపల్లిలో ఉన్న అపురూప వేంకటేశ్వర ఆలయాన్ని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ గురువారం సందర్శించారు. మంత్రికి ఆలయ కమిటీ చైర్మన్ అమృతల తారెడ్డి, ఆల